# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-09-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఉపాధ్యాయులు బలమైన జాతికి, సాధికారత కలిగిన సమాజానికి పునాది అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.**

2. **ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తేనే వరద నష్టాలను తగ్గించగలమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.**

3. **'అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్' పథకంలో భాగంగా 47వేల 161 మంది రైతులకు వారి ఖాతాలో నిన్న నిదులు జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు.**

4. **ఆంధ్రప్రదేశ్ లో గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా చేసేవ్యాక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి వర్గ ఉప సంఘం అధికారులను ఆదేశించింది.**

5. **భారత తొలి ఉపరాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఈరోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.**

========================

ఉపాధ్యాయులు బలమైన జాతికి, సాధికారత కలిగిన సమాజానికి పునాది అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో జాతీయ ఉత్తమ ఉపాధాయ్య అవార్డుకు ఎంపికైన వారితో నిన్న ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పని కేవలం తరగతి గదులకే పరిమితం కాదని, యువతకు సరైన దారి చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జివస్టీ భావితరం సంస్కరణలు దేశానికి రెట్టింపు వృద్ధిని అందిస్తాయని పేర్కొన్నారు. మధ్యతరగతి, పేద వర్గాలు, యువత, మహిళలు జిఎస్‌టి సంస్కరణలతో అధిక ప్రయోజనం పొందుతారని ప్రధాన మంత్రి తెలిపారు.

------------------------

రాజధానిలో మినహా, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి అనధికారికంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు జరిమానా విధించి క్రమబద్ధీకరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలోని సచివాలయంలో నిన్న మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి పాత్రికేయులకు వివరిస్తూ.. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో చేసిన సిఫార్సుల ఆమోదం కోసం పరిశ్రమల శాఖ రూపొందించిన పలు ప్రతిపాదనలను అంగీకరించామన్నారు. పరిశ్రమల ఏర్పాటు

కోసం దరఖాస్తు చేసుకున్న పలు సంస్థలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భూములు కేటాయించినట్లు చెప్పారు. జిఎస్టి శ్లాబ్‌లల్లో మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను స్వాగతించిన మంత్రిమండలి కేంద్రానికి అభినందనలు తెలిపిందన్నారు.

-----------------------------

రాజధానిలో మినహా, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి అనధికారికంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు జరిమానా విధించి క్రమబద్ధీకరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలోని సచివాలయంలో నిన్న మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాత్రికేయులకు వివరిస్తూ.. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో చేసిన సిఫార్సుల ఆమోదం కోసం పరిశ్రమల శాఖ రూపొందించిన పలు ప్రతిపాదనలను అంగీకరించామన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న పలు సంస్థలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భూములు కేటాయించినట్లు చెప్పారు. జిఎస్టి శ్లాబ్‌లల్లో మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను స్వాగతించిన మంత్రిమండలి కేంద్రానికి అభినందనలు తెలిపిందన్నారు.

-----------------------------

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తేనే వరద నష్టాలను తగ్గించగలమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లాలో వరద నష్టంపై కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి, స్పష్టమైన నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. మరమ్మతులు, నిర్మాణాలను, శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు.

ఎరువుల పంపిణీలోనూ సమన్వయలోపం వల్లే సమస్యలు వస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొంటూ..

(వాయిస్... 32)

అంతకు ముందు మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, వరద బాధితులను పరామర్శించారు. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకించారు.

-----------------------------

గ్రామ పాలన అధికారుల నియామకంతో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని సచివాలయంలో నిన్న రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలపై తెలంగాణ ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో గ్రామ పాలన అధికారుల సేవలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. కాగా ఈ రోజు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాదులోని హైటెక్స్ లో కొత్తగా ఎంపిక చేసిన గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలను అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు.

-----------------------------

'అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్' పథకంలో భాగంగా 47వేల 161 మంది రైతులకు మొదటి విడత మొత్తం 5 వేల రూపాయలు చొప్పున 23కోట్ల 58 లక్షల రూపాయలను నిన్న విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. గత నెలలో స్వీకరించిన వినతులను పరిష్కరించి కొత్తగా 36,722 మంది రైతులను అర్హులుగా గుర్తించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలి జాబితాలో అర్హులై ఉండి ఇ–కెవైసి, ఎన్‌పిసిఐ క్రియాశీలకంగా లేకపోవడం వంటి సమస్యలతో నిధులు జమ చేయని మరికొందరు రైతులకు తాజాగా నిధులను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా పంపిణీని ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తుందని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా చేసేవ్యాక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి వర్గ ఉప సంఘం అధికారులను ఆదేశించింది. మాదకద్రవ్యాల నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, జి.సంధ్యారాణి, కొల్లు రవీంద్రలతో కూడిన మంత్రి వర్గ ఉప సంఘం నిన్న ఉండవల్లిలో సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లో గంజాయి సాగు నియంత్రణకు శాటిలైట్, డ్రోన్ లతో తీసిన ఫోటోలు, వీడియోలను కృత్రిమ మేధ సాయంతో విశ్లేషించాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యా సంస్థల్లో ప్రతి నెలా ఒక శనివారం ఈగల్ క్లబ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

---------------------------

జిఎస్టీ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొన్ని వస్తువుల జిఎస్టి శ్లాబ్ ను మారుస్తూ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నిర్ణయాన్ని తిరుపతి జిల్లా వాసులు స్వాగతిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సామాన్యులపై భారం పడకుండా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. తిరుపతి చెందిన అమర్నాథ్ రెడ్డి జిఎస్టీ సంస్కరణలపై ఆకాశవాణితో మాట్లాడుతూ.. పాలు, మందులపై జిఎస్టిని తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలపైన పూర్తిగా రద్దు చేశారని పేర్కొంటూ..

వాయిస్...32

రైతులకు అవసరమైన వస్తువులపై జిఎస్టీని తగ్గించడం హర్షణీయమని శ్రీకాళహస్తికి చెందిన కె.గొపాల్ తెలిపారు. గతంలో అధిక శాతం జిఎస్టీలో ఉన్న వస్తువులు ఇపుడు తగ్గడంతో అందుబాటులోకి వస్తాయని పేర్కొంటూ..

వాయిస్...25

---------------------------

అధ్యాపకవృత్తికి వన్నె తెచ్చి, అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన భారత తొలి ఉపరాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఈరోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది రాష్ట్రపతి పదవి వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుత్తనిలో 1888 సెప్టెంబర్ 5వ తేదీన జన్మించారు. విద్యార్థులకు చిన్నతనం నుండే వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని ఒకానొక సందర్భంలో ఆయన సూచిస్తూ...

..వాయిస్... 20 సెకన్లు

కాగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈ ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది. విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈ ఉదయం 10. 17 నిమిషాలకు ప్రసారమవుతుంది.

-----------------------------

వాయువ్య బంగాళాఖాతం, దాని సరిహద్దు ఒడిశా తీర ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి జి లక్ష్మీ తెలియజేస్తూ...

వాయిస్..30 సెకన్లు

మరోవైపు.. తెలంగాణా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

======================